క్లుప్తంగా

జిల్లా అధికారులను కలిసిన నాయకులు



కామారెడ్డి అర్బన్: ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు మంగళవారం కలెక్టర్‌తో పాటు ఎస్సీ సంక్షేమాధికారి జి రజిత, ఈడీ దయానంద్, డీఈవో రాజును మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించారు. జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో అర్హులకు చోటు కల్పించాలని కోరారు. అధికారులను కలిసిన వారిలో బట్టింకి బాలరాజు, బొంద రాజ్‌కుమార్, జి ప్రభాకర్, తమ్మడి స్వామి, ప్రదీప్‌కుమార్, ఎడ్ల కిషన్, మహేందర్, లక్ష్మీరాజు, బట్ట రాజు, జీవన్, నరేశ్, చందర్‌నాయక్, భూపతి తదితరులు ఉన్నారు.

ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

కామారెడ్డి టౌన్: పూర్తి స్థాయిలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరగలేదని తక్షణమే అధికారులు సర్వే చేసి ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్ రమ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్, సభ్యులు చంద్రశేఖర్, కొత్త నర్సింలు, అరుణ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

లింగంపేట: మండల సమీపంలోని పెద్దవాగు వద్ద గురువారం నిర్వహించే సద్దుల బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీవో నరేశ్ తెలిపారు. గ్రామస్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యదర్శి శ్రావణ్‌కుమార్, బట్టు సాయిలు ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రతినిధులకు సన్మానం



భిక్కనూరు: ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన పబ్బ నాగరాజు, కార్యవర్గసభ్యునిగా ఎన్నికైన బొందుగుల రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన కొడిప్యాక వెంకటేశంను పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో పురాం రాజమౌళి, గంగ్లి మధుసూదన్, కొడిప్యాక ఆంజనేయులు, చీకోటి నాగభూషణం, చీకోటి ప్రభాకర్, శ్రీరాం చంద్రశేఖర్, తాటికొండ కృష్ణమూర్తి, గూడపు సిద్ధగిరి, అతిమాములు శ్రీధర్, బంక్ శ్రీనివాస్, జగదీశ్వర్, గంజి శ్రీనివాస్, దన్నారపు శ్రీనివాస్, పబ్బకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సొదాగర్ అరవింద్‌కు పార్టీతో సంబంధం లేదు

నిజాంసాగర్(జుక్కల్): అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన సొదాగర్ అరవింద్‌ను 2023 సంవత్సరంలోనే సస్పెండ్ చేసినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ మంగళవారం పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి సొదాగర్ అరవింద్‌కు ఎలాంటి సంబంధం లేదని, ఆయన పార్టీ కార్యకర్త కాదని వెల్లడించారు.

సరైన వైద్యం అందించాలి

కామారెడ్డి రూరల్: రోగులకు సరైన వైద్యం అందించాలని దేవునిపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ జోహా ముజీబొద్దీన్ అన్నారు. మంగళవారం చిన్నమల్లారెడ్డి గ్రామాన్ని ఆమె సందర్శించారు. రికార్డులు, రిజిస్టర్‌లు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్యం అందించడానికి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.

మహాలక్ష్మి ధ్రువీకరణ పత్రాల పంపిణీ



భిక్కనూరు: మండల కేంద్రంలో రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న మహాలక్ష్మి, గృహలక్ష్మి పథకాలకు సంబంధించిన ధ్రువపత్రాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందె దయాకర్‌రెడ్డి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో విండో చైర్మన్ గంగ్ల భూమయ్య, కాంగ్రెస్ నేతలు బల్యాల సుదర్శన్, నర్సింహారెడ్డి, లింబాద్రి, మైపాల్‌రెడ్డి, నీల అంజయ్య, ద్యాగల కిరణ్, దుంపల మోహన్‌రెడ్డి, మద్దురి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కల్లూరి సిద్ధరాములు, అశోక్ పాల్గొన్నారు.



కొత్త బాన్సువాడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఎల్లారెడ్డిలో..



మద్నూర్‌లో..



రాజంపేటలో..



కామారెడ్డి: మధురానగర్‌లో..



పెద్దకొడప్‌గల్‌లో..

శ్రీలక్ష్మీదేవి ఉయ్యాలో..

శ్రీలక్ష్మీదేవి ఉయ్యాలో.. సృష్టి బతుకమ్మయ్యే ఉయ్యాలో.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బత్మకమ్మ ఉయ్యాలో అంటూ జిల్లాలోని పలు చోట్ల మంగళవారం అట్ల బతుకమ్మ, సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో బతుకమ్మ ఆడారు. అనంతరం స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



మహమ్మద్ నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



గోపాల్‌పేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



దేవునిపల్లిలోని గాయత్రీనగర్ కాలనీలో..



నస్రుల్లాబాద్‌లో..



కామారెడ్డి: పంచముఖి హనుమాన్ ఆలయంలో..



పోచారంలో బతుకమ్మతో ఎమ్మెల్యే పోచారం సతీమణి పుష్పమ్మ



దోమకొండ: ముత్యంపేటలో..

దుర్గామాతా నమోస్తుతే..



వివేకానంద యువజన సమాఖ్య మండపంలో..



దేవీ విహార్‌లో రూ. 2.22 లక్షలతో అలంకరణ



దేవునిపల్లిలోని రూ.3.25 లక్షలతో..



ఎల్లారెడ్డిలో పూజలు చేస్తున్న భక్తులు

జిల్లా కేంద్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆలయాలు, మండపాల్లో నెలకొల్పిన విగ్రహాల ఎదుట మంగళవారం ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. పలు మండపాల్లో అమ్మవారి విగ్రహాలకు కరెన్సీ నోట్లతో అలంకరించారు. అమ్మవారు మహాలక్ష్మి, దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. – సాక్షి, నెట్‌వర్క్



బాన్సువాడలో..



వజ్జపల్లిలో..



దోమకొండ: కరెన్సీ నోట్లతో అమ్మవారు



తాడ్వాయిలో అన్నదానం చేస్తున్న సభ్యులు



లింగంపేట ఎల్లమ్మ ఆలయంలో..



నిజాంసాగర్ మండలం నర్వలో ..

పీఆర్టీయూ రాష్ట్ర కమిటీలో చోటు

లింగంపేట: మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయి పీఆర్టీయూ కమిటీలో చోటు దక్కినట్లు మండల అధ్యక్షుడు రవీందర్ శర్మ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని శామీర్‌పేటలోని ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన 35వ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సమావేశంలో మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులకు పదవులు దక్కాయి. అసోసియేట్ అధ్యక్షులుగా సుధాకర్‌రావు, సురేశ్, రాజనర్సింహారెడ్డి, తిరుపతిరెడ్డి, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా శివరంజని, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్‌రెడ్డి, రజినీకాంత్‌గౌడ్, రామ్మోహన్‌రావు, కార్యదర్శులుగా ప్రేమ్‌సాగర్, ఫణికుమార్‌రాజుకు చోటు దక్కినట్లు తెలిపారు.

తీరిన తాగునీటి సమస్య



గాంధారి: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు మాజీ సర్పంచ్ సత్యం తెలిపారు. రూ. లక్ష వెచ్చించి బోరు మోటారు వేయించి పైపులు, మోటరు ఏర్పాటు చేశారు. దీంతో కాలనీ వాసుల నీటి సమస్య తీరింది. బోరు వద్ద ట్యాంకు ఏర్పాటు చేయాలని జీపీ కార్యదర్శి నాగరాజును కాలనీవాసులు కోరగా స్పందించిన ఆయన ట్యాంకును ఏర్పాటు చే శారు. మాజీ సర్పంచ్ సత్యంకు, కార్యదర్శికి కాలనీవాసులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

చేపల పెంపకంపై శిక్షణ

దోమకొండ: రైతులు వ్యవసాయంతో పాటు చేపల పెంపకం చేపట్టాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. దోమకొండ ఐకేపీ కార్యాలయంలో మంగళవారం చేపల పెంపకంపై దోమకొండ, బీబీపేట రైతులకు శిక్షణ కార్యక్రమం మండల కేంద్రంలో నిర్వహించారు. భిక్కనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, ఇన్‌చార్జి ఎల్‌డీఎం ఈశ్వర్ సాయి, ఐకేపీ ఏపీఎం రాజు, బాలపోచయ్య, ఉదయ్, ఆక్వా ప్రతినిధి విజయ్, రైతులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని డీఎస్సీ అభ్యర్థి వినతి



కామారెడ్డి టౌన్: తనకు న్యాయం చేయాలని జిల్లా కేంద్రానికి చెందిన డీఎస్సీ–2024లో 1:3 జాబితాలో ఎంపికైన అభ్యర్థి ధన్‌పాల్ దీపిక కలెక్టర్, డీఈవో, రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు విన్నవించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. ఈడబ్ల్యూఎస్ కోటాలో ఎంపికైనట్లు తెలిపారు. గత రెండేళ్లుగా పిట్లం మండల కేంద్రంలోని జ్యోతిబా పూలే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి ఈడబ్ల్యూఎస్ కోటాలో ఎంపిక చేయడంతో తనకు అన్యాయం జరిగిందన్నారు. విచారణ చేపట్టి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ విషయమై డీఈవో రాజును 'సాక్షి' వివరణ కోరగా ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ పొందేందుకు ఆమెకు అర్హత ఉండటంతో స్థానిక తహసీల్దార్ ధ్రువపత్రం ఇచ్చారని దాని ఆధారంగా ఎంపిక చేశామని తెలిపారు. కలెక్టర్‌కు కూడా వివరణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

డ్రెయినేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి



పనులను పరిశీలిస్తున్న ఆర్డీవో ప్రభాకర్

ఎల్లారెడ్డి: పట్టణ శివారులో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులను ఆర్డీవో మన్నె ప్రభాకర్ మంగళవారం పరిశీలించారు. డ్రెయినేజీ, విద్యుత్, ఇతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పద్మశ్రీకాంత్, కమిషనర్ శ్రీహరిరాజు, కాంగ్రెస్ నాయకులు తిరుపతి, సుభాష్ అప్ప తదితరులు ఉన్నారు.

మూడో వార్డులో..

ఎల్లారెడ్డి పట్టణంలోని మూడో వార్డును మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్ మంగళవారం పరిశీలించారు. కాలనీవాసుల విన్నపం మేరకు కాలనీలో నెలకొన్న మురుగునీటి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఆయన వెంట ఏఈ వినోద్, కౌన్సిలర్ నీలకంఠం, నాయకులు రఫీక్, విద్యాసాగర్, తిరుపతి, పోచయ్య తదితరులు ఉన్నారు.

'అమృత్ 2.0' పనులను వేగవంతం చేయాలి



ఎల్లారెడ్డిరూరల్: అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్ ఏఈ వినోద్‌కు సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. అమృత్ 2.0 పథకంలో రూ. 35 కోట్లతో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేసి పట్టణ ప్రజలకు మంచినీటిని అందించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నీలకంఠం, నాయకులు విద్యాసాగర్, తిరుపతి, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన



తాడ్వాయి: మండలంలోని అబ్దుల్లానగర్ శివారులోని పైడి సంయుక్తరెడ్డి ఫాంహౌస్‌లో కొనసాగుతున్న ఆయిల్‌పామ్ పనులను మంగళవారం జలశక్తి అభియాన్ డిప్యూటీ సెక్రెటరి బెంజామిన్ కరుణాకరన్ పరిశీలించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఆయిల్‌పామ్ ఏ విధంగా సాగుచేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఆర్‌డీవో సురేందర్, ఎంపీడీవో సయ్యద్ సాజీద్‌అలీ, వ్యవసాయ అధికారి హర్షవర్ధన్‌రెడ్డి, ఏపీవో మల్లేశ్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి
- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కామారెడ్డిలో చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



రాజంపేటలో లబ్ధిదారులతో ఎమ్మెల్యే

కామారెడ్డిటౌన్/ రాజంపేట/ దోమకొండ/ భిక్కనూరు/ రామారెడ్డి/ మాచారెడ్డి: పేద ప్రజలకు నిరంతం అండగా ఉంటానని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు రాజంపేట, దోమకొండ, భిక్కనూరు, రామారెడ్డి మండలాల కేంద్రాల్లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు, సీఎంఆర్ఎఫ్ బాధితులకు చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందేలా చూస్తానని, ప్రజా సంక్షేమే తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. కామారెడ్డిలో నిర్వహించిన వేడుకల్లో అధికారులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. రాజంపేటలో తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రాజేశం, బీజేపీ మండల అధ్యక్షుడు పిట్ల శ్రీను, పట్టణ అధ్యక్షుడు గుర్రాల రాము, మాజీ అధ్యక్షుడు గంగారెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు. దోమకొండలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ సంజయ్ రావు, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు మద్దురి భూపాల్‌రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు. భిక్కనూరులో తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేశ్, రమేశ్‌రెడ్డి, గణేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. రామారెడ్డిలో తహసీల్దార్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మాచారెడ్డిలో మాచారెడ్డి, పాల్వంచ తహసీల్దార్లు శ్వేత, జయంత్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థలో స.హ. చట్టం వారోత్సవాలు



కామారెడ్డి అర్బన్: సమాచార హక్కు చట్టం 19వ వార్షిక వారోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో సహ చట్టంపై పాఠకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సహ చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, ప్రతినిధులు శర్పని రాజేశం, ఈక శ్రీనివాస్, కాసర్ల లింగం, గ్రంథపాలకుడు దిలీప్, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



తాడ్వాయి: మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బ్యాంకు బాలురెడ్డి మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, లక్ష్మణచారి, రాజు, జలందర్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



మాట్లాడుతున్న నాయకులు

నాగిరెడ్డిపేట: ప్రతిపక్షహోదాలో తాము రైతులపక్షాన ఉంటామని నాగిరెడ్డిపేట మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీ నాయకులను విమర్శించడం మానుకొని రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దసరాలోగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. సమావేశంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిద్దయ్య, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణ, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు ఫరీద్, యాదగిరి, సంతోష్‌గౌడ్, వంశీగౌడ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఎల్లారెడ్డి సొసైటీ కార్యవర్గ సమావేశం

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి సొసైటీ కార్యవర్గ సమావేశాన్ని చైర్మన్ నర్సింలు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సమావేశంలో సొసైటీకి సంబంధించిన ఆర్థిక లావాదేవీల వివరాలను కార్యదర్శి విశ్వనాథం సభ్యులకు వివరించారు. దీర్ఘకాలిక రుణాలను అందించాలని తీర్మాణం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

లైన్‌మన్‌ను నియమించండి

గాంధారి: సర్వాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ముదెల్లికి బదిలీపై వెళ్లిన లైన్‌మన్ స్థానంలో మరొకరిని వెంటనే నియమించాలని గ్రామస్తులు మంగళవారం కోరారు. బదిలీ అయిన లైన్‌మన్ స్థానంలో అధికారులు వేరొకరిని నియమించకపోవడంతో ముదెల్లి, నర్సాపూర్, మొండిసడక్, వెంకటాపూర్ తండా, హేమ్లా నాయక్ తండా తదితర గ్రామాల్లో తరచూ విద్యుత్ సమస్యలను నెలకొంటున్నాయని అన్నారు. అధికారులు వెంటనే లైన్‌మన్‌ను నియమించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరారు.

గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు

తాడ్వాయి: మండంలోని కరడ్‌పల్లి, నందివాడ గ్రామాల్లో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ప్రతి ఇంటింటా తిరుగుతూ సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, లింగారావు, సంతోష్ రెడ్డి, హోటల్ శ్రీను, రవీందర్‌రెడ్డి, నవీన్, రాజిరెడ్డి, సంజీవ్, మైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

భిక్కనూరు: మండలంలోని శివసాయిరెడ్డి వృద్ధుల సంక్షేమ సంఘం అభివృద్ధికి గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి రూ. 25వేల విరాళం మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో తక్కళ్ల రాజిరెడ్డి, ఎడ్ల రాజిరెడ్డి, సందుగారి నారాయణరెడ్డి, సింగిరెడ్డి రాజిరెడ్డి, జగ్గన్నగారి జగ్గారెడ్డి, నాగర్తి లక్ష్మారెడ్డి, జగ్గన్నగారి ప్రతాపరెడ్డి, మద్ది చిన్నరాజిరెడ్డి బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు

భిక్కనూరు: మండలంలోని కాచాపూర్‌లో ప్రభుత్వ వైద్యులు చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఐదేళ్ల లోపు ఉన్న చిన్నారులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే వైద్యుడు మనోజ్, వైద్యురాలు సాధన, ఫార్మసిస్టు యాదాగౌడ్, ఎంపీహెచ్‌పీ పూజ, ఏఎన్ఎం శ్యామల, ఆశావర్కర్లు ఇందిరా భారతి, లత, సంగీత, విజయ, రమాదేవి, అంగన్‌వాటీ టీచర్లు కవిత, మణెమ్మ, పీహెచ్ఎన్ రాణి, సూపర్‌వైజర్ సువర్ణ పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ఎల్లారెడ్డి: పట్టణంలోని 7వ వార్డులో నీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్ తెలిపారు. కాలనీలో నెలకొన్న నీటి ఎద్దడి నివారణకు ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించి తగు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ఆలయంలో అన్నదానం

కామారెడ్డి అర్బన్: పట్టణంలోని కల్కి ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాతలను కల్కి మానవ సేవా సమితి సభ్యులు సన్మానించారు. ప్రతినిధులు చంద్రశేఖర్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, వినోద్ పాల్గొన్నారు.